## PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 186 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 03 జులై 2025


### మరోమారు పాశమైలారానికి మంత్రి దామోదర



2లో

### ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి



2లో





## హెల్త్ టూరిజం హబ్‌గా

# హైదరాబాద్ అభివృద్ధి

**☛కార్పొరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు☛బంజరాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం ☛నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్**

**హైదరాబాద్,జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు.

మిగతావి 2లో

## మృతుల కుటుంబాలకు

# కోటి పరిహారం

**☛అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం☛క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే☛ప్రమాదంలో 40 మంది మృతి..33మందికి గాయాలు☛ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం☛కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన**



**సంగారెడ్డి,జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్

మిగతావి 2లో

## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

**- జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల జాతర**



**ములుగు,జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం మహాజాతర తేదీలు ఖరారయ్యాయి. 2026, జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు (నాలుగు రోజుల పాటు) జాతర జరుగనుందని పూజారుల సంఘం ప్రకటించింది. సమ్మక్క-సారలమ్మ పూజారుల సంఘం 2026

మిగతావి 2లో

## దేశానికి మోడల్‌గా తెలంగాణ

# డిజాస్టర్ మేనేజిమెంట్

**☛తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ**
**☛దీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు**
**☛రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి**



**హైదరాబాద్,2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ

మిగతావి 2లో



## తెలంగాణలో విస్తారంగా వర్షాలు

**- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

**హైదరాబాద్,2 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రెండురోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం సైతం పడనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో మంగళవారం ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. విత్తనాలు వేసి వర్షం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న రైతులకు ఇది శుభవార్త అనే చెప్పాలి. ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్,

మిగతావి 2లో

## బనకచర్లపై దుష్ప్రచారాలు

# ఆపండి

**☛అసెంబ్లీలో మేం చర్చకు సిద్దం..మీరు సిద్దమా..?**
**☛సిఎం రేవంత్‌కు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్**




**హైదరాబాద్,2 (పిసిడబ్ల్యూ న్యూస్):** బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా అని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు సవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. . అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ లు చేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బయట వారికి సద్దులు

మిగతావి 2లో

## నాకు వేరే ఆప్షన్ లేదు..

**- సీఎం పదవిపై డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు..!**



**కర్నాటక,2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కర్నాటక ముఖ్యమంత్రి మార్పుపై ఇటీవల పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్నారనే ప్రచారం జరిగింది. అయితే, వార్తలకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెక్ పెట్టారు. డీకే శివకుమార్‌తో కలిసి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఐదేళ్లు తానే కర్నాటక ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. ఇందులో ఎవరికి సందేహాలున్నాయని ప్రశ్నించారు. సీఎం మార్పుపై ప్రతిపక్ష పార్టీ బీజేపీ, జేడీఎస్ చేస్తున్న వ్యాఖ్యలను ఆయన

మిగతావి 2లో

## బిజెపి అధ్యక్ష ఎన్నికకు సమాయత్తం

**- పలు రాష్ట్రాల్లో పూర్తియన అధ్యక్షుల ఎన్నిక**



**న్యూఢిల్లీ,జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక పక్రియ మరింత వేగవంతమైంది. ఇందులో భాగంగా 7 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలకు పార్టీ అధ్యక్షు లను బీజేపీ నియమించింది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మిజోరం, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ ఐలాండ్స్‌కు కొత్త అధ్యక్షులను నియమించింది. బీజేపీ సంఘటన్ పర్వ్ (ఆర్గనైజేషనల్ డ్రైవ్) రెండో దశలో భాగంగా మొత్తం తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. రాబోయే రెండు రోజుల్లో పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాల కొత్త అధ్యక్షులను ప్రకటించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

మిగతావి 2లో

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివే స్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

మేడారం మహాజాతర తేదీలను ఖరారు చేసి దేవాదాయ శాఖకు పంపించింది. త్వరలోనే దేవాదాయ శాఖ దీనికి ఆమోదం తెలుపనుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క-సారలమ్మల జాతర వచ్చే ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరుగనుండగా,28వ తేదీన కన్నెపల్లి నుంచి సారలమ్మ, 29వ తేదీన చిలకలగుట్ట నుంచి సమ్మక్క మేడారం గద్దెలకు చేరుకుంటారని పూజారుల సంఘం తెలిపింది. 30వ తేదీన భక్తులు సమ్మక్క-సారలమ్మలకు మొక్కులు చెల్లించుకుంటారు. ఇక 31వ తేదీన అమ్మవార్ల వనప్రవేశం ఈ జాతర ముగుస్తుందని పూజారుల సంఘం ప్రకటించింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ మేడారం మహాజాతరను నిర్వహిస్తుం టారు. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన ఈ మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలనుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు.

## తెలంగాణలో విస్తారంగా వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈరోజు వర్షాలు కురవనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీయనున్నాయి. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడనుంది. రాష్ట్రంలో ఉరుములతో కూడిన వర్షం పడనున్న నేపథ్యంలో జనాలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గార్లలో 85.3 మిమీ వర్షం కురిసింది. భద్రాద్రి జిల్లా బుర్గంపహాడ్‌లో 72.3 మిమీ, ఖమ్మం జిల్లా సింగరేణి ప్రాంతంలో 62 మిమీ వర్షం పడింది. జీహెచ్ఎంసీ పరిధిలోని సెంట్రల్ / సౌత్ సిటీలో మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. షేక్‌పేట 43.8 మిమీ, బంజారాహిల్స్ 43 మిమీ, ఖైరతాబాద్ 40 మిమీ, గన్‌ఫౌండ్రీ 37 మిమీ, మలక్‌పేట 37 మిమీ వర్షం కురిసింది.

## బిజెపి అధ్యక్ష ఎన్నికకు సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఇంతవరకూ 28 రాష్ట్రాల్లో విజయవంతంగా అంతర్గత సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియకు కనీసం 19 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షుల ఎన్నిక తప్పనిసరి. ఉత్తరప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా వంటి కీలక రాష్ట్రాల్లో ఇంటర్నల్ ఎలక్షన్ పూర్తికాగానే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో ఎపికి మాధవ్, తెలంగాణకు రామచంద్రరావుల ఎన్నికైన సంగతి తెలిసిందే.

## నాకు వేరే ఆప్షన్ లేదు..

(మొదటి పేజీ తరువాయి)

కొట్టిపడేశారు. వారంతా పార్టీ అధిష్టానమా? ప్రశ్నించారు. డీకే శివకుమార్ మాట్లాడుతూ తనకు మరో ఆప్షన్ లేదని వ్యాఖ్యానించారు. తనను ముఖ్యమంత్రిని చేయాలని ఎవరికీ అడగలేదని.. నాయకత్వ మార్పు అంశంపై బహిరంగ ప్రకటనలు చేసే నాయకులకు నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. అందరూ కష్టపడి పని చేశారని, తనలాంటి లక్షలాది మంది కార్యకర్తలు పని చేశారని.. మనం మొదట వారి గురించి ఆలోచించాలన్నారు. సిద్ధ రామయ్యకు మద్దతు ఇవ్వడం తప్ప తనకు 'వేరే మార్గం' లేదని తెలిపారు. 'నా దగ్గర ఏ ఆప్షన్ ఉంది? నేను ఆయనకు మద్దతు ఇవ్వాలి. దానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. పార్టీ హైకమాండ్ ఏం చెప్పినా.. ఏం నిర్ణయించినా అదే జరుగుతుంది. నేను ఇప్పుడు ఏం చర్చించాలనుకోవడం లేదు. లక్షలాది మంది కార్యకర్తలు ఈ పార్టీకి మద్దతు ఇస్తున్నారు' అంటూ డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు.సిద్ధరామయ్య నాయకుడిగా ఉండడం పార్టీలో 'ఎలాంటి అసంతృప్తి' లేదని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. అయితే, ఇటీవల కర్నాటక ముఖ్యమంత్రిని మార్చబోతున్నట్లుగా వార్తలు వచ్చాయి. పలువురు ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలు సైతం ఇందుకు బలాన్ని చేకూర్చాయి.

# హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ది

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

(మొదటి పేజీ తరువాయి)

పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్‌లటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహ ణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'వాతా వరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు.నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపో యానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమిషనర్ సృజన, సిపిడిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజముల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

కడుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ .. హైదరాబాద్‌లో కాకుండా అమరావతి నుంచి ఇచ్చినట్లుందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్ట్‌లను అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ఒప్పందం కుదిరిందని, ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6వ తేదీన రేవంత్ తెలంగాణకు మరణశాసనం రాశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 23వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా బెజవాడ పోయి బజ్జీలు తిని బనకచర్లకు పచ్చజెండా ఊపారని విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం బనకచర్లకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పాము అయితే.. ఎందుకు తమపై విమర్శలు చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్కసారైనా రేవంత్‌రెడ్డి ఉండగలరా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కాకుండా.. రేవంత్‌రెడ్డి ఇంకా ప్రతిపక్ష నేత మాదిరిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ఆమోదయోగ్యంగా మాట్లాడుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు. ÷ఖఆర్ఎస్ హయాంలో బనకచర్లపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మాజీ మంత్రి హరీష్‌రావు క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డే సతీసమేతంగా ఉత్తమ్‌ను విజయవాడ పంపించారని ఆరోపించారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కూడా గెలవలేదని.. అంతమాత్రాన ఆ పార్టీ చచ్చిన పాము అవుతుందా అని ప్రశ్నించారు. చచ్చిన పాము ముచ్చట్లు రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి చెప్పుకోవాలని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అబద్దాలేనని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కాకుండా.. రాజకీయ ప్రయోజనాల కోసమే రేవంత్ మాట్లాడుతున్నారన్ని ÷ర్ అయ్యారు. బనకచర్లపై మంత్రి ఉత్తమ్ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కు ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను ఎందుకు పిలవలేదని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# మరోమారు పాశమైలారానికి మంత్రి దామోదర

- మీనాక్షి, మహేశ్ కుమార్ గౌడ్‌ల రాక
- మంత్రిని నిలదీసిన బాధిత కుటుంబాలు

**సంగారెడ్డి,జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిగాచి పరిశ్రమ వద్దకు చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహను బాధితులు నిలదీసారు. ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి బుధవారం ఉదయం ఘటనా స్థలికి చేరుకున్నారు. మంత్రి వెంట తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రమాద స్థలిని వారు పరిశీలించారు. అయితే అధికారుల ముందు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. మంత్రి దామోదరతో బాధితులు వాగ్వాదానికి దిగారు. మూడు రోజులైనా తమ వారి ఆచూకీ చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు చేపడతామంటూ బాధితులను మంత్రి దామోదర రాజనర్సింహ సముదాయించారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సిగాచి ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు 36 మృతదేహాలు లభ్యమయ్యాయని.. 13 మంది మిస్సింగ్‌లో ఉన్నారని తెలిపారు. 11 మంది మృతదేహాలను అప్పగించామన్నారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వచ్చాక మిగిలిన మృతదేహాలను వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అన్నారు. ప్రతిపక్షాలు దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని స్పష్టం చేశారు. కంపెనీ యజమాని అందుబాటులోకి వచ్చారని.. ఇప్పటికే కంపెనీపై కేసు నమోదు చేయించామన్నారు. మిగిలిన శిథిలాలు తొలగిస్తే మిగతా 11 మంది ఆచూకీ లభించే అవకాశం ఉందని మంత్రి దామోదర వెల్లడించారు. ఈ ఘటనను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సీరియస్‌గా తీసుకున్నారని రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. బాధితులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందని.. కంపెనీ నుంచి కూడా బాధితులకు నష్టపరిహారం అందజేసేలా చూస్తామని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కమిటీ వేశామని మీనాక్షి తెలియజేశారు. ముఖ్యమంత్రి , మంత్రులు ఈ ఘటనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.



క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని చెప్పారు. మృతదేహాలను ప్రత్యేకంగా ఫ్రీజర్లలో మార్చురీలో భద్రపరిచామన్నారు. గాయపడిన వారికి కంపెనీ పరంగా ఆదుకుంటామన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మరోవైపు సిగాచి పరిశ్రమలో మూడోరోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భారీ క్రేన్లు, జేసీబీలతో శిథిలాల తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. అయితే తమ వారి ఆచూకీ తెలియడంలేదంటూ ఘటనా స్థలిలో బంధువుల ఆందోళనకు దిగారు.

# ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి

- డ్రాపవుట్స్‌కు గల కారణాలను పరిశీలించండి
- చాకలి ఐలమ్మ వర్సిటీ నిర్మాణ టెండర్లు త్వరగా ఖరారు
- విద్యా శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్యా శాఖపై కమాండ్ కంట్రోల్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ



విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయాలని , నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిత, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణి కుటుంబాన్ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



**పరకాల, జూలై 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామం శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంలో ఇటీవల ఉరివేసుకొని బలవన్మరణం చెందిన విషయం తెలుసుకొని, పరకాల పట్టణానికి చెందిన ఏకు శ్రీవాణి కుటుంబాన్ని బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం ఉదయం పరామర్శించారు. శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీవాణి ది ఆత్మహత్య కాదని ప్రభుత్వ హత్య అని అన్నారు.ఈ ఘటనపై అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి లొంగకుండా పూర్తి విచారణ చేసి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో గురుకుల పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు.ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయన్నారు.అయిన గాని ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు.అదే విధంగా ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ తో మాజీ ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడారు. గురుకుల పాఠశాలను ఒకసారి సందర్శించి మిగతా పిల్లలకు మనోధైర్యం కల్పించాలని, ఘటనపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# పాఖాల తూముల గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

- రబీ సీజన్ ఆలస్యం కాకుండా జులైలోనే నీటిని విడుదల చేయడం సంతోషకరం
- ప్రొఫెసర్.జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్.డాక్టర్ జానయ్య



**నర్సంపేట, జులై 02(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండలంలోని పాఖాల తూముల గేట్లను ఎత్తి నీటిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువలలోని చెత్త,చెదారాన్ని నిధులు కేటాయించి తొలగించడం జరిగిందని,వచ్చే సీజన్ వరకు మిగిలిపోయిన కాలువల లైనింగ్ కొరకు నిధులు విడుదల చేయించి చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.జనయ్య మాట్లాడుతూ రబీ సీజన్ పంట కోత దశకు చేరుకొనే నాటికి జూన్ మాసం రావడంతో అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోతున్నారని గ్రహించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గత నెలలో రైతులు,వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో సమావేశం నిర్వహించి రైతుల నుండి అభిప్రాయాలు సేకరించి,రైతుల కోరిక మేరకు ఆగస్టు నెలలో కాకుండా జులై నెలలోనే పాకాల నీటిని అందిస్తే ఈ సమస్య ఉత్పన్నం కాదని తెలపడంతో, చెప్పిన ప్రకారం నేడు దొంతి మాధవ రెడ్డి జూలైలోనే నీటిని విడుదల శుభ పరిణామం అని అన్నారు.,ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్.వెంకట నారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,ఇరిగేషన్ ఈఈ సుదర్శన్,ఇతర అధికారులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన గులాం అహ్మద్ హుస్సేన్..





**కరీంనగర్ టౌన్ జూలై 2(పిసి డబ్ల్యూ న్యూస్):** హుదా హైస్కూల్ కరీంనగర్ అకాడమిక్ అడ్వైజర్ అబ్దుల్ రఖీబ్ హామేద్ లతీఫి పెద్ద కుమారుడు మహమ్మద్ అబూబకర్ అనస్ వివాహా రిసెప్షన్, హెరిటేజ్ ప్యాలెస్ అత్తాపూర్ హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ఎంఐఎం పార్టీ కరీం నగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జనాబ్ ఖాలీద్ ముబశ్శిర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాజిద్ ఖాన్, కరీంనగర్ జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు సోహెబ్ అహ్మద్ ఖాన్, జర్నలిస్ట్ నిసార్ అహ్మద్, హుదా స్కూల్ సెక్రటరీ అబ్దుల్ రబ్ ముజాహిద్ లతీఫి, ఉపాధ్యక్షుడు ఖాలీద్ లతీఫి, నయిమ్, ఆయాజ్ తదితరులు హాజరై వరుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# గనుల శాఖ మంత్రిని కలిసిన టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొర్రూరు ప్రతినిధి,జూలై 2(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి.తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన గౌరవ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి వారి నివాసంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి కి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజల సంక్షేమం కోసం ఆయన తీసుకునే నిర్ణయాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుం దని ఝాన్సీ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ, సాంఘిక సేవలలో వివేక్ వెంకటస్వామి కలిగిన అనుభవం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని వారు అభిప్రాయ పడ్డారు.మంత్రి కూడా ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ శక్తివం చన లేకుండా పనిచేస్తుందని తెలిపారు. పార్టీని బలోపేతం చేసేందుకు నాయకత్వంలో ఐక్యత అవసరమని, అందులో ఝాన్సీ రెడ్డి పాత్ర ప్రాముఖ్యతను ఆయన కొనియాడారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నగర పెండింగ్ అభివృద్ధి పనుల పూర్తి కోసం100 కోట్లు నిధులు వెంటనే విడుదల చేయాలీ...

- డిమాండ్ చేస్తూ కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు...
- కాంగ్రెస్ సర్కార్ కరీంనగర్ నగర పాలక సంస్థకు ఇప్పటివరకు ఒక్క రూపాయి నిధులు కూడా ఇవ్వలేదు...
- కరీంనగర్లో ఇన్నేళ్లుగా జరిగిన అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వమే నిధులిచ్చింది..
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో కేంద్రం నుండి 800 కోట్లు విడుదల చేయడంతో స్మార్ట్ సిటీ లో భాగంగా నగర రూపురేఖలు మారాయి.
- నగరవ్యాప్తంగా అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి...
- కరీంనగర్ పట్టణ అభివృద్ధిపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు...
- బిజెపి నాయకులు,మాజీ మేయర్ వై.సునీల్ రావు...





**కరీంనగర్,జూలై2(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిం కోరుతూ బిజెపి నాయకులు, మాజీ మేయర్ యదగిరి సునీల్ రావు ఆధ్వర్యంలో బుధవారం రోజున జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ పమేలా సత్పతి ని బిజెపి శ్రేణులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ నగరంలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం 100 కోట్ల రూపాయలు విడుదల చేసి,నగర ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నగరపాలక సంస్థ పరిదిలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని , నగరపాలక సంస్థ కు ఇప్పటి వరకు ఒక్క రూపాయి నిధులు కూడా విడుదల చేయలేదన్నారు. దీంతో నగర వ్యాప్తంగా అభివృద్ధి కుంటుబడిపోయిందని , ఎక్కడి కక్కడ పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రస్తుతం ఈ సమస్య తీవ్ర రూపం దాల్చిందని, అందుకే జిల్లా కలెక్టర్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకువచ్చామన్నారు. ముఖ్యంగా గత ఆరు సంవత్సరాల కాలంలో నగరంలో ఏమైనా అభివృద్ధి పనులు జరిగాయి అంటే అవి కేవలం కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతో మాత్రమేన్నారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర ప్రభుత్వం నుండి 8 వందల కోట్లు విడుదల చేయించడంతోనే స్మార్ట్ సిటీలో నగరం అభివృద్ధి చెందిందని, పట్టణ రూపురేఖలు మారాయని చెప్పారు.అమృత్ 1,2 పథకం ద్వారా 279 కోట్లతో త్రాగు నీటికి సంబంధించిన పనులు గతంలో నగరంలో పూర్తి చేయగా ప్రస్తుతం విలీన డివిజన్ల లో కొనసాగుతున్నాయన్నారు. 15 ఫైనాన్స్ 100 కోట్ల నిధుల నుండి నగరంలో గత ఆరు సంవత్సరాల కాలం పెద్ద ఎత్తున పనులు చేపట్టడం జరిగిందని , గత ఆరు సంవత్సరాల కాలంలో అప్పుడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం రూపాయి ఇచ్చిన చరిత్ర లేదన్నారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ ప్రజల కోసం సొంతంగా నిధులు పెట్టి అభివృద్ధి పనులు చేయలేని స్థితిలో ఉందన్నారు.నగరంలో వసూలు అయ్యే పన్నులు నగరపాలక సంస్థ వ్యవహారాలకే సరిపోతాయని , ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టే స్థితిలో నగరపాలక సంస్థ లేదన్నారు. 2023 నుండి కరీంనగర్ నగరంలో దాదాపు 70 చోట్ల అప్పటి కాంట్రాక్టర్లు రోడ్లను తవ్వి వదిలి పెట్టి పోవడం వల్ల నగరంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఆ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్టు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. వర్షకాలం వచ్చింది కాబట్టి పెండింగ్ లో ఉన్న పనుల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నా రని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 100 కోట్లు రూపాయలు గ్రాంటు రూపంలో నగరపాలక సంస్థ కు విడుదల చేయాలని, ప్రభుత్వం నుండి నిధులను విడుదల చేయించేలా కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్ చొరవ తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కరీంనగర్ నగరం అభివృద్ధి పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటే , ప్రభుత్వం మళ్లీ చుట్టు ప్రక్కల ఉన్న 5 గ్రామాలను విలీనం చేసి మున్సిపల్ పరిదిని పెంచి నగరపాలక సంస్థ పైన ఎనలేని భారం మోపే దుస్థితిని తెచ్చిందన్నారు. ప్రభుత్వానికి కరీంనగర్ అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకపోవడం దురదృష్టకరమన్నారు.5 లక్షల జనాభా ఉన్న నగరాన్ని ఇంకా పెంచుకుంటూ పోయి ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించ కుండ ఏ విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతాయని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నగర ప్రజల సమస్యలు తీర్చుతుందో అర్థం కానటువంటి పరిస్థితి ఉంది కాబట్టి బీజేపి పక్షాన మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి ని కలిసి వినతి పత్రం అందించామని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికార పార్టీ , ప్రజా ప్రతినిధులు ఎవరు కరీంనగర్ నగరాన్ని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఏ నాయకుడు కూడ కరీంనగర్ నగరాన్ని , సమస్యలను పట్టించుకునే పరిస్థితిలో లేరని, ఎంత సేపు వారి పనులు రాజకీయాలు తప్ప కరీంనగర్ ను పట్టించుకునే నాధుడు లేడన్నారు. అధికారులే ప్రజల బాధలు సమస్యలను అర్థం చేసుకోవాలని నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ చొరవ తీసుకోవాలని బారతీయ జనతాపార్టీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కరీంనగర్ పట్టణ సమస్యలు పరిష్కరించలేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# పత్రిక విలేకరులపై జరిగే దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

- న్యూస్ ఛానల్ ఆఫీసులపై దాడి పత్రికా స్వేచ్ఛను హరించడమే
- ఫోర్త్ ఎస్టేట్‌గా పిలువబడే మీడియాకు మీరు ఇచ్చే విలువ ఇదేనా ?
- ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి మీడియానే
- హసన్ పర్తి మాదిగ జర్నలిస్ట్ ఫోరం మండల అధ్యక్షుడు సందెల రాజు



**హసన్ పర్తి : జూలై 02(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజలకు, ప్రభుత్వాలకు, ప్రతి పక్షాలకు, మధ్య వారధిగా ఉంటూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పని చేసే మీడియా కార్యాలయాలపై విలేకరులపై అమానుషంగా దాడి చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని, కొన్ని రోజుల నుండి కొన్ని న్యూస్ చానల్స్ పై జరిగే దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు హసన్ పర్తి మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు సందెల రాజు తెలిపారు. హసన్ పర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సందెల రాజు మాట్లాడుతూ కష్ట నష్టాలు కోర్చి వ్యయ ప్రయాసాల కోర్చి నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసేలా ప్రజా సంక్షేమాలను గాలికి వదిలి దుష్ట రాజకీయాలు చేసే రాజకీయ నాయకుల బండారాలను బయట పెడుతూ తమ జీవితం గురించి ఆలోచించకుండా ఎదుటివారి జీవితాలు బాగుండాలనే తపనతో 24 గంటలు పని చేసే మీడియాపై గుండాల్లాగా దాడి చేయడం చాలా హేయమైన చర్యని అన్నారు. రాజ్యాంగానికి విరుద్ధమైన పనులు చేసే వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని లేదంటే పర్యవసనాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు మీడియాపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే ప్రభుత్వం వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని తెలిపారు మీడియాపై గౌరవం ఉన్నవారు ప్రజా స్వామ్య వాదులు ప్రభుత్వ పెద్దలు తక్షణమే స్పందించి పోలీసు అధికారులు కూడా దాడి చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు ఈ సమావేశంలో ఎంజెఎఫ్ గౌరవ అధ్యక్షులు సింగారపు బాబు, రాజారపు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి రామంచ మధుకర్, సహాయ కార్యదర్శి కోడెపాక శ్రీకాంత్, ఎర్ర కుమార్, శ్రీను దేవ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర బస్టాండ్‌లో ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు







**గంగాధర, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజక వర్గం గంగాధర మండలంలోని మధురానగర్ బస్టాండ్ లో ఈరోజు కోరుట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ts 21 T 5511 నెంబర్ గల ఆర్టీసీ బస్సు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు గంగాధర బస్టాండులో 34 మంది ప్రయాణికులతో గంగాధర బస్టాండ్ నుండి బయలుదేరి కరెంటు స్తంభానికి ఢీకొట్టడంతో వైర్లు తెగి బస్సు పైన పడ్డది. సీసీ రోడ్డు ఆనుకొని బురదమయంతో ఉండడం వలన ఇ ప్రమాదం జరిగినది. డ్రైవర్ నిర్లక్ష్యం వలన ఈ ప్రమాదం. అప్రమత్తమైన విద్యుత్ శాఖ అధికారులు పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులకు ఎలాంటి అపాయం జరగలేదు కావున ప్రయాణికులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## జూదం ఆడుతున్న పలువురు అరెస్టు

**పాపన్నపేట జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏడుపాయల సమీపంలో జూదం ఆడుతున్న పలువురిని మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల మేరకు... నాగ్సానిపల్లి శివారులో ఉన్న ప్రైవేటు సత్రాల్లో పలువురు జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ మేరకు జూదం ఆడుతున్న కౌడిపల్లి, హత్నూర, చిలప్ చెడ్ మండలాలకు చెందిన 10 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.74,350 నగదు, 9 సెల్ ఫోన్లు, 2కార్లు, 5 బైక్ లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మండలంలో ఎక్కడైనా పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.జూదం ఆడుతున్నట్లు గుర్తిస్తే వారి గురించి సమాచారం అందించాలని సూచించారు.

## మహిళపై అత్యాచారం

**పాపన్నపేట జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఓ మహిళపై ఓ వ్యక్తి అత్యాచారం చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...మెదక్ కు చెందిన ఓ మహిళకు(28)కు ఒక కూతురు ఉంది.కాగా కొన్నేళ్లుగా తన భర్తకు దూరంగా ఉంటుంది.కొన్ని రోజుల క్రితం సంగారెడ్డి జిల్లాలోని ఓ గ్రామంలో ఉంటున్న తన చెల్లెలి వద్దకు వెళ్లింది.మంగళవారం సాయంత్రం తిరిగి మెదక్ వచ్చేందుకు బయలు దేరగా ఆమె చెల్లెలి భర్త ఆమెను బైక్ పై ఎక్కించుకున్నాడు.మార్గమధ్యలో ఏడుపాయల అటవీ ప్రాంతంలోకి తీసుకువెళ్లి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు.ఆమె అతని నుండి తప్పించుకుని అక్కడి నుండి ఇంటికి వెళ్ళిపోయి విషయాన్ని ఇంట్లో వారికి తెలిపింది.బాధితురాలి ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## 6న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి ఓపెన్ బాల బాలికల చదరంగం పోటీలు

**మహబూబ్ నగర్ జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో ఎ ఆర్ చెస్ అకాడమీ, కృష్ణ నగర్, భగీరాధ కాలనీ లో ఈ నెల జులై 06 అదివారం నా మహబూబ్ నగర్ జిల్లా స్థాయి ఓపెన బాలికలు మరియు బాలుల చందరగా పోటీలు నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు మహబూబ్ నగర్ జిల్లా చెస్ సంఘం కార్యదర్శి మంగ్యం, చీఫ్ ఆర్బిటర్ వానరసి జగన్, హేమంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలపారు.పూర్తి వివరాలకు కింది నెంబర్లు సంప్రదించండి 7997473378,83101 57980, 9346843126

## నేతాజీ యువజన మండలి అధ్యక్షుడిగా దొంతరబోయిన మురళీ కృష్ణ

**యాదాద్రి జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి నూతన అధ్యక్షులుగా దొంతరబోయిన మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా యాస మహేందర్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా వారిని సన్మానించిన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొబ్బల ఇంద్రారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండా సత్యనారాయణ, బిజెపి నాయకులు, యూత్ నాయకులు బండారు సాయి పాల్గొన్నారు.

## నల్లగొండ దేవస్థానం చైర్మన్‌గా లక్ష్మణ్...

- పాత పాలకవర్గమే కొనసాగింపు
- ఉత్తర్వులు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...



**తిమ్మాపూర్,జులై2(పీసీడబ్ల్యూ న్యూస్):**తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని శ్రీ సీతారామ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం చైర్మన్ గా బండారిపెల్లి లక్ష్మణ్ తిరిగి నియామకమయ్యారు. లక్ష్మణ్ తోపాటు గత పాలకవర్గాన్నే కొనసాగిస్తూ రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో బండారిపెల్లి లక్ష్మణ్ తదితరులకు ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధే ధ్యేయంగా ఆలయ పాలకవర్గం పని చేయాలన్నారు. గతేడాదిలో పాలకవర్గం పనితీరు ఆధారంగానే ఈ సంవత్సరం కూడా కొనసాగిస్తున్నామని, సంపూర్తి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. పాలకవర్గ ప్రమాణ స్వీకారం అనంతరం పనులను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని, దాతల నుంచి విరాళాలు సేకరించాలని, ఈ విషయంలో పారదర్శకత పాటించాలన్నారు. ఆలయానికి ఉన్న విశిష్టితను కాపాడుకుంటూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషిని కొనసాగిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండారిపెల్లి లక్ష్మణ్, పాలకవర్గ సభ్యులు గాజుల అంజయ్య, బూత్కూరి శ్రీనివాస్, కవ్వంపల్లి మహేశ్, జినుక శ్రీనివాస్, గోలి లక్ష్మి, కందుకూరి లక్ష్మిరాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కొత్త తిరుపతిరెడ్డి, రొడ్డ సాగర్,చిట్టి బాబు, సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా

- వ్యవసాయ, ఉద్యాన ,టి. జి. ఆయిల్ ఫెడ్ అధికారులు



**మహబూబాబాద్, కురవి జులై.02(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా, ఆయిల్ పామ్ గెలల కోత పండగ, మహోత్సవంలో పాల్గొన్న వ్యవసాయ, ఉద్యాన ,టి. జి. ఆయిల్ ఫెడ్ అధికారులు బుధవారం కురవి మండలం తాల్లసంకీస గ్రామంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా కార్యక్రమం నిర్వహించి, ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో 8000 ఎకరాల పైగా పామాయిల్ సాగు అవుతుంది, 1350 ఎకరాలలో పామాయిల్ గెలలు దిగుబడి మొదలై ప్రతి రైతు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారు. ఈ సంవత్సరానికి గాను 4500 ఎకరాల లక్ష్యం తో ఇప్పటి వరకు 663 ఎకరాలలో మొక్కలు నాటడానికి రైతులు అనుమతి పొందినారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి.బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి – మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు – ప్రత్యామ్నాయ పంటల సాగు – గడప గడపకు ఆయిల్ పామ్ సాగు – ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు – ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం – నెలనెలా స్థిరమైన ఆదాయం– ఆయిల్ పామ్ తోనే సాధ్యం.ఈ కార్యక్రమంలో రైతులు ప్రతాపనేని పుల్లయ్య, ఉపేందర్, అబ్దుల్, వెంకన్న, బుచా బానోత్, బానోత్ పూజారామ్, బానోత్ పిక్లా, బానోత్ బుజ్జి, సేవువ, ధర్మము, తోట వెర్రన్న, తోట లింగయ్య, బరిపాల రమేష్, పదిర రాజు, , సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. శ్రీనివాస్, ఉద్యాన అధికారి ఆర్. శాంతి ప్రియ, వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్, టి. జి. ఆయిల్ ఫెడ్ క్షేత్ర సిబ్బంది నాగరాజు, జి. చంద్ర ప్రకాష్, కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్.శ్రీనివాస రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, బిందు సేద్య ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాలయాల్లో పిల్లలకు గుణాత్మక మైన బోధన అందించాలి

- దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం సైకిల్స్ ఏర్పాటు
- ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తాన్ పూర్‌లో ప్రారంభించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి, జూలై -02 (పిసిడబ్ల్యూన్యూస్):**విద్యాలయాల్లో పిల్లలకు గుణాత్మకమైన బోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తాన్ పూర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తాన్ పూర్ గ్రామం మాజీ సర్పంచ్ కీ.శే .తానిపర్తి కాంతారావు జ్ఞాపకార్థం వారి 6 కుమారులు పాఠశాలకు అందించిన దాదాపు 5 లక్షల రూపాయల విలువ గల ఎలెక్ట్రిక్ ఆటో ను, 19977-78 సంవత్సర 7వ తరగతి విద్యార్థులు అందించిన 2 లక్షల 16 వేల రూపాయల విలువ గల డైనింగ్ టేబుల్ సెట్ లను ప్రారంభించారు. సుల్తాన్ పూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా 9 లక్షల రూపాయలతో శిథిలావస్థలో ఉన్న డైనింగ్ హాల్ రిన్నోవేషన్ పనులు, 5 లక్షల రూపాయలతో చేపట్టిన అంతర్గత రోడ్డు, గేటు ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన షూస్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు సైకిల్స్ అందించేందుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు దాతలు అందించిన కిచెన్ షెడ్డు కు అవసరమైన 9 డైనింగ్ టేబుల్స్, 18 బెంచీలను కలెక్టర్ పంపిణీ చేశారు. విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలిగేడు తహసీల్దార్ యాకన్న, ఎంపిడిఓ భాస్కర్ రావు, మండల విద్యాశాఖ అధికారి పాఠశాల హెడ్మాస్టర్ నరేంద్ర చారి, సంతోష్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయించండి...

- మానకొండూర్ ఎమ్మెల్యేకు గన్నేరువరం మండల ప్రజల వినతులు.
- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..
- మంత్రులతో మాట్లాడి నిధుల మంజూరుకు చర్యలు...





**తిమ్మాపూర్,జూలై2(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండలం గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు చేపట్టిన రూ.74 కోట్ల విలువైన డబుల్ రోడ్డు నిర్మాణ పనులు నిధుల కొరత కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన నేపథ్యంలో, ఆ మార్గాన్ని ఉపయోగించే స్థానిక ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.ఈ విషయమై బుధవారం ఎల్ఎండీ కాలనీలోని మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణని కలిసి గన్నేరువరం మండల ప్రజలు తమ సమస్య వివరించారు. పనులు మధ్యలోనే ఆగిపోవడం వల్ల ప్రయాణం కష్టతరంగా మారిందని, తక్షణమే అవసరమైన నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయించాల్సిందిగా ఎమ్మెల్యేని కోరారు.ఈ విజ్ఞప్తికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సమస్య తీవ్రతను గుర్తించిన డాక్టర్ కవ్వంపల్లి గారు అక్కడికక్కడే సంబంధిత మంత్రులతో ఫోన్‌లో మాట్లాడి ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రులు కూడా నిధుల మంజూరుకు హామీ ఇవ్వడంతో, త్వరలోనే పనులు పూర్తి అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. దీని వల్ల గన్నేరువరం మండల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, జె. మన్మోహన్ రావు, మాతంగి అనిల్, కట్కం తిరుపతి, నర్సింహారెడ్డి, మైసంపల్లి తిరుపతి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపల్లిలో ఆలయ పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే...





**గన్నేరువరం,జూలై2(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో 60 లక్షల రూపాయల వ్యయంతో కొత్తగా నిర్మిస్తున్న శ్రీరంగనాయకుల స్వామి ఆలయ నిర్మాణ పనుల పురోగతిని బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు. ఆలయ కట్టడాలను పరిశీలన సందర్భంగా కొన్ని సూచనలు చేయడంతోపాటు మార్పులూ సూచించారు. అదే ఆలయ సమక్షంలో నూతన గ్రామ పంచాయితీ గా ఏర్పాటైనా గుండ్లపల్లి X రోడ్ గ్రామ పంచాయతీ నిర్మాణానికి దాదాపు 30 లక్షల రూపాయల విలువ చేసే రెండు గుంటల భూమిని విరాళంగా ఇచ్చిన వంగల నర్సింహారెడ్డి భూదాన పత్రాలు, రిజిస్ట్రేషన్ దస్తావేజులను పంచాయతీ రాజ్ ఏఈ సురేందర్ రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాకేష్ సమక్షంలో ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా వంగల నర్సింహారెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయాలకు, విద్యాలయాలకు మరియు గ్రామ అవసరాలకు భూములు దానమివ్వడం గొప్ప విషయమన్నారు. విలువైన భూములు గ్రామ పంచాయతీ నిర్మాణానికి ఉచితంగా ఇవ్వడం ద్వారా వంగల నర్సింహారెడ్డి దాతృత్వాన్ని చాటుకున్నారని కొనియాడారు. **ఎమ్మెల్యేను కలిసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు** గుండ్లపల్లి గ్రామానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విచ్చేశారనే విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు శ్రీరంగనాయకుల స్వామి ఆలయం వద్దకు చేరుకుని కలిశారు. ఏళ్లనాటి సొంతింటి కలను సాకారం చేశారంటూ ఎమ్మెల్యేకు వారు కృజ్ఞతలు తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని, ఇప్పటికే తొలి విడతగా తమకు లక్ష రూపాయలు జమ అయినట్టు వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాతంగి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలి...

**● 4న హైదరాబాద్ లో జరిగే సభకి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలి ● ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు చాలా సంతోషముగా ఉన్నారు ● ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డా. డాక్టర్ రామచంద్రనాయక్**



**మహబూబాబాద్ జిల్లా జూలై 02(పి.సి.డబ్ల్యూ న్యూస్):** కేంద్రంలో ఈనెల 4న హైదరాబాద్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రానున్నారని,కావున అన్ని నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ పేర్కొన్నారు మహబూబాబాద్ జిల్లాలో పోట్ల నాగేశ్వర్ రావు ఆద్వర్యంలో జరుగుతున్న సన్నాహక సమావేశంలో డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్. మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు,మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రఘమయి ,భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదేం వీరయ్య,స్వర్ణ కుమారి పీసిసి జనరల్ సెక్రటరీ ,ప్రధాన కార్యదర్శి,సీతారాం , మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ రాం చంద్రు నాయక్ మాట్లాడుతూ. 4వ తేదీన హైదరాబాద్లో జరిగే సభకి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని అన్ని నియోజవర్గాల నుండి కార్యకర్తలను సభకు తీసుకెళ్లేందుకు ఆయా నియోజకవర్గాల ఇంచార్జిలు పూర్తి బాధ్యతలు వహించాలని అన్నారు.రాబోయే 2029 వరకు అబ్జర్వర్లు గా ఉంటారు.మనం చేసే ప్రతి కార్యక్రమంలో వీరు భాగస్వామ్యం అయిఉంటారు.మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలో గత ప్రభుత్వం చేసిన అభివృద్ధికి 10 రెట్ల అభివృద్ధి 15 నెలలో చేసిన ఘనత మన కాంగ్రెస్ పార్టీ ధీ అని ఈ సందర్భంగా తెలియజేశారుప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు చాలా సంతోషముగా ఉన్నారని అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారురాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారులోకి వచ్చిన 18 నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, ఇలా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా.. నియోజవర్గ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.పార్లమెంట్ నియోజకవర్గ నాయకులంతా జూలై 4వ తేదీన సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శంకరయ్య క్రీడాకారుల గుండెల్లో సజీవంగా బ్రతికే ఉంటాడు..



**● జాతీయ కబడ్డీ క్రీడాకారినీలు ఎల్తూరి సరస్వతి, హిమ బిందు**















**ఎల్కతుర్తి, జులై 02(పీసీడబ్ల్యూ న్యూస్):**తన 35 ఏళ్ల పదవి కాలంలో ఉద్యోగాన్ని ఉద్యమంగా పని చేసి ఎందరో క్రీడాకారుల జీవితాలలో వెలుగు నింపి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా నైపుణ్యతను నేర్పించి సమాజంలో సగర్వంగా బ్రతికేలా తీర్చిదిద్దిన గొప్ప వ్యాయామ ఉపాధ్యాయులు కొండపాక శంకరయ్య ఇటీవల క్యాన్సర్ వ్యాధి బారినపడే మరణించడం క్రీడాకారులకు తీరని లోటుని అన్నారు. కబడ్డీ పోటీలలో అందరికంటే భిన్నంగా మెలకువలను నేర్పిస్తూ జిల్లా రాష్ట్ర జాతీయ పోటీలలో పథకాలు సాధించి సమాజంలో ప్రభుత్వ ఉద్యోగులుగా బాధ్యతలు చేపడుతున్న వారిలో ఒకరు జాతీయ క్రీడాకారిని ఎల్తూరి సరస్వతి , హిమబిందు నాటి కరీంనగర్ జిల్లా ఎలుకతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామం కొండపాక శంకరయ్య పిఈటి గా 1987 నుండి 2001 వరకు వయామ ఉపాధ్యాయుడుగా పనిచేసే నిరుపేద కుటుంబానికి చెందిన ఎల్తూరి సరస్వతి, హిమబిందు పేదరికాన్ని ఎదిరించి విద్యతో పాటు కబడ్డీ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభని కనబరచి జిల్లా, రాష్ట్ర, జాతీయ పోటీల్లో ఎన్నో పతకాలు సాధించి ఎల్తూరి సరస్వతి స్పోర్ట్స్ కోటలో ప్రభుత్వ ఉద్యోగం పొందగా, హిమబిందు కూడా రాష్ట్ర జాతీయ కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి అందరి మన్ననలు పొంది ప్రభుత్వ ఉన్నత ఉద్యోగిగా సేవలందిస్తున్నారు . వారు ఎందరో ప్రముఖులతో ప్రశంశలు పొందారు, దేశంలోని మధ్య ప్రదేశ్, బీహార్, తమిళనాడు, హైదరాబాద్ వివిధ రాష్ట్రాలలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో క్యాప్టెన్ గా సరస్వతి అత్యంత ప్రతిభ కనబరిచి నాటి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి గొప్ప ఖ్యాతి తీసుక వచ్చారు.వీరితో పాటు తమ గురువు స్వర్గీయ కొండపాక శంకర య్య శిష్యులందరూ ప్రభుత్వ ఉద్యోగులుగా, రాజకీయ నాయ కులుగా ఎందరో జీవితాలలో వెలుగులు నింపిన ఘనత ఆయనది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం, గోపాలపూర్ గ్రామం జడ్.పి.హెచ్.ఎస్ లో 1995-1996 ఎస్ఎస్ సి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించగాకొండపాక శంకరయ్య గారు పాల్గొన్నారని,ఇంతలోనేమరణించడంఅత్యంత బాధాకరం అని అన్నారు.

## లేడీ లయన్ చిలుపూరి జ్యోతి,కూతురు వర్షిత పుట్టిన రోజు మండలంలో విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ...





**కరీంనగర్ రూరల్,జూలై2(పీసీడబ్ల్యూ న్యూస్):** లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320G దశాబ్ది ఉత్సవాలలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో లయన్ చిలుపూరి రాములు - లేడీ లయన్ చిలుపూరి జ్యోతి ల కూతురు చి. శ్రీవర్షిత పుట్టినరోజు సందర్బంగా కొత్తపల్లి మండలం కమాన్ పూర్ (SC) ఎస్సీ కాలనీ లో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్, కంపాస్ బాక్స్ ఎగ్జామ్ పాడ్స్ వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు లయన్ ననువాల గిరిధర్ రావు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ 210 దేశాలలో విస్తరించి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నదని, అందుకు విద్యలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు గుర్తించి నోటుబుక్స్, కంపాస్ బాక్స్, ఎగ్జామ్ పాడ్స్ వితరణ చేయడం జరిగిందని, అవసరార్థులకు అవసరాలు తీర్చడమే క్లబ్ ప్రధాన ఉద్దేశ్యమని ఈ సందర్భంగా అన్నారు. క్లబ్ కార్యదర్శి లయన్ పాశం నర్సింహారెడ్డి, (LCIF)- కో ఆర్డినేటర్ లయన్ మానువాడ శంకర్, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ లయన్ అక్కినపల్లి అజయ్ కుమార్, డైరెక్టర్లు లయన్ బండారి గంగాధర్, లయన్ ఉదారం వెంకటస్వామి, ఉపాధ్యాయురాలు జైబున్నిసా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మ శేఖర్ రెడ్డి మాతృమూర్తి మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**యాదాద్రి జులై 02(పీసీడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం సర్వేపల్లి గ్రామానికి చెందిన నిమ్మ శేఖర్ రెడ్డి మాతృమూర్తి మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్.టి.ఐ కమీషనర్‌ను సన్మానించిన లయన్ చెన్న కిష్టయ్య



**యాదాద్రి జులై 02(పీసీడబ్ల్యూ న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో ఆర్.టి.ఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డిని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరెడ్డి అయోధ్య రెడ్డి గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవి వరకు వెళ్లడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి పాల్గొన్నారు.

## మిత్రురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత



**యాదాద్రి జులై 02(పీసీడబ్ల్యూ న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 సంవత్సరంలో పదవతరగతి చదివిన విద్యార్థి గజరాజు నిర్మల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో తోటి పూర్వ విద్యార్థి మిత్రులంతా కలిసి వారి కుటుంబానికి ఆర్థిక చేయుత అందిచ టానికిగాను సహాయంగా నిర్మల కూతురు పేరు మీద 60,000 వేలను ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఇక ముందు కూడా వారి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటామని మనో ధైర్యాన్ని కల్పించారు.

## బస్టాండ్ ఆవరణలో మహిళా బ్యాగ్ చోరీ



**యాదాద్రి జులై 02(పీసీడబ్ల్యూ న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ అవరణలో మహిళా బ్యాగ్ చోరీ చేసిన దొంగను పట్టుకొనిదేహశుద్ధిచేసి పోలీసులకు అప్పగించిన ప్రయాణికులు.

## స్ఫూర్తి ప్రదాత పట్టాభిరామ్

**ప్రొద్దుటూరు జులై 02(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, ఇంద్రజాలకుడు, రచయిత బహుముఖ ప్రజ్ఞశాలి డాక్టర్ బీవీ. పట్టాభిరామ్ ఎందరి కో స్ఫూర్తి ప్రదాత అని కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. పట్టాభిరామ్ ఎన్నో ప్రదర్శన ద్వారా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసానికి పాటుపడాలని అనేక పుస్తకాలు రచించి విద్యార్థుల మన వికాసానికి తోడ్పడ్డారని, కష్టపడి కాదు ఇష్టపడి చదవడం అలవర్చుకోవాలని విద్యార్థులకు బోధించాలని అన్నారు . తన మ్యాజిక్ ద్వారా మూఢనమ్మకాలు నిర్మించడానికి తోడ్పడ్డారు.

# జిఎస్టీ బాదుడుపై నోరు మెదపని చంద్రబాబు




జిఎస్టీ ఏ ముహూర్తాన వచ్చి చేరిందో కానీ ప్రజల నడ్డి విరుస్తోంది. ఎంతగా అంటే ఏది కొన్నా దానిపై అధిక మోతాదులో పన్నులకే సరిపోతోంది. చివరకు మనం ఆరోగ్యం కోసం తీసుకున్న ఇన్సూరెన్స్, సేవింగ్స్ కోసం తీసుకున్న జీవితభీమాలపైనా జిఎస్టీ తప్పడం లేదు. 12 నుంచి 18శాతం ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఎన్‌డిఎ కూటమిలో ఉన్న టిడిపి, నితీశ్ కుమార్ పార్టీలతో సహా ఇతర చిల్లర పార్టీలు కూడా దీనిపై మోడీని నిలదీయడం లేదు. ప్రజలు పడుతున్న బాధలకన్నా ఆదాయం సమకూరడమే వారికి ముఖ్యమయ్యింది. ఎందుకంటే జిఎస్టీ ఎంత వసూలు అయితే అందులో సగం రాష్ట్రాలకు వెళుతుంది. దీంతో పెన్షన్లు, కిలో రూపాయి బియ్యం ఇవ్వడం వంటివి అలవాటు చేసుకున్నారు. పెన్షన్ల పంపిణీకి స్వయంగా సిఎం చంద్రబాబు వెళ్లడం, పెద్దపెద్ద మీటింగ్‌లు పెట్టడం, చెక్కులు అందించడం దారుణం కాక మరోటి కాదు. ప్రతినెలా ఇవి ఖాతాల్లో నమోదు అవుతాయి. వీటికోసం హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాలు వేసుకుని వెళ్లి చెక్కులు అందించడం దుబారా ఖర్చు కాక మరోటి కాదు. ఇంతగా దుబారా జరుగుతున్న ఎవ్వరూ నిలదీయడం లేదు. దుబారా పథకాలతో ఓట్లు దండుకునే ఎత్తులు తప్ప రాజకీయ నాయకులకు దేశం, రాష్ట్ర, ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకుండా పోయింది. దుబారాలపై పరస్పరం విమర్శలు చేసుకోవడం ఫ్యాషన్‌గా మారింది. ఇకపోతే క్వాంటమ్, పోలవరం, అమరావతి గురించి మాట్లాడుతున్న చంద్రబాబు జిఎస్టీ వడ్డింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే మోడీకి కోపం తెప్పించే ఏ పనీచేయక పోవడమే ఉత్తమమని భావిస్తున్నారు. గతంలో మోడీతో పెట్టుకుని ఐదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న అనుభవం ఉంది. ఇకపోతే తాజా గాణాంకాల మేరకు రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు పెరిగాయి. ఈ ఏడాది జూన్‌లో రూ.2,591 కోట్ల నికర జీఎస్టీ వసూలైంది. 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి జూన్ నెలకు ఇదే అత్యధికం. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మొత్తం వసూలైన నికర జీఎస్టీ రూ.8,860 కోట్లు. గతేడాది జూన్‌లో వచ్చిన రూ.3,910 కోట్ల పన్ను ఆదాయం కంటే ఇది 6.58 శాతం ఎక్కువ. ఈ ఏడాది జూన్‌లో ఐజీఎస్టీ సెటిల్మెంట్ రూ.1,365 కోట్లు వచ్చింది. వృత్తి పన్ను రూ.29 కోట్ల నుంచి రూ.49 కోట్లకు పెరిగింది. లిక్కర్‌పై వ్యాట్ రూ.61 కోట్ల నుంచి రూ.86 కోట్లకు, పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూ.1,380 కోట్ల నుంచి రూ.1,435 కోట్లకు పెరిగింది. ఇవన్నీ బాబు లాంటి వారికి ఆనందం కలిగించేవే. ఎందుకంటే ఆదాయం వస్తే తమ వాటా కూడా వస్తుందన్న ఆనందం. అందుకే బాబు జిఎస్టీపై నోరు మోఎదపడం లేదు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాట్ స్థానంలో జీఎస్టీ పన్ను విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇది ప్రభుత్వానికి ఆదాయం పెరగటానికి తోడ్పడింది. గత పార్లమెంట్ సమావేశాల్లో ఇన్సూరెన్స్‌పై జిఎస్టీ తగ్గించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నిర్మలా సీతారామన్ ఈసడించుకున్నారు. నిజానికి ప్రజల సమస్యలను తెలుసుకునే బదులు ఎదురుదాడి చేశారు. అయితే ప్రస్తుతం మధ్యతరగతి భారతీయులకు అనుగుణంగా పన్ను రేట్లలో తగ్గింపును అందించ బోతున్నట్లు వెల్లడైంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం అనేక వస్తువుల ధరలను అధిక జీఎస్టీ బ్రాకెట్ నుంచి తక్కువ పన్నులకు మార్చాలని కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు వెల్లడైంది. ఇదే నిజమైతే దీనిపై చర్చ చేయాలి. ఏయే రంగాల్లో ప్రజలు బాధపడుతున్నారో గుర్తించాలి. రాష్ట్రాల సిఎంలతో చర్చించాలి. అయితే ప్రస్తుతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ఆదాయం కలిగిన ప్రజల కోసం జీఎస్టీ పన్నుల విషయంలో కూడా పెద్ద మార్పులకు కేంద్రం శ్రీకారం చుడుతోందని సమాచారం. దీనికింద 12 శాతం కింద ఉన్న అనేక వస్తువులపై పన్నును 5 శాతానికి తగ్గించనున్నట్లు వెల్లడైంది. నిజంగా ఇలాంటి ఆలోచన ఉంటే అనేక రంగాలపై పన్ను శాతాన్ని అత్యదికంగా 5శాతానికి తగ్గిస్తే మేలు. ఇకపోతే పన్నుల్లో హేతుబద్దత లేకపోవడం వల్ల చిన్న,మధ్యతరగి ప్రజలు, కంపెనీలు జిఎస్టీ కట్టుకోలేక దివాళా తీస్తున్నారు. వస్తువలపై డబుల్ డబుల్ పన్నులు పడుతున్నాయి. ఉప్పులు, పప్పులపై జిఎస్టీ పడ్డాక కూడా ఇడ్లీ దోశలపై పన్నులు వాయిస్తున్నారు. మధ్యతరగతి ప్రజలు హోటల్‌కు వెళ్లి టిఫిన్ చేయలేని దుస్థితి నెలకొంది. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. అత్యధిక అక్షరాస్యత వున్న కేరళ తలసరి ఆదాయం దేశంలో మొదటి స్థానంలో వుంది. తర్వాత స్థానాల్లో తమిళనాడు, తెలంగాణ వున్నాయి. బీహార్ తలసరి ఆదాయం అతి తక్కువగా వుండడానికి అక్షరాస్యత కూడా ముఖ్య కారణమన్నారు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వీటిపై పన్నులు అంటే జిఎస్టీ వసూళ్లు దారుణంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు. పేదరికం లేని సమాజం కోసం ప్రణాళికలు అమలు చేయడం లేదు.

# డిమాండ్‌కు అనుగుణంగా పంటలకు ప్రోత్సాహం ఏదీ

- వ్యవసాయాను బంధ రంగాలకు దక్కని ఊరట
- నిపుణుల సలహాలు పట్టించుకోని పాలకులు



**న్యూఢిల్లీ,జులై2:** దేశంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయ లేనంతకాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహించాలి. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. అయినా ఇటువైపు పాలకులు దృష్టి సారించడం లేదు. వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురి కావడంతో ఆహారభద్రత కూడా లేకుండా పోతున్నది. ఈ క్రమంలో వ్యవసాయాన్ని బలోపేతం చేస్తు తప్ప దేశం ఆర్థికంగా అభివృద్ధి సాధించలేదు. నదుల అనుసంధానం జరగడం లేదు. పూర్తి విద్యుత్ ఉత్పత్తి దిశగా పెట్టబడులు రావడం లేదు. మన దేశం అభివృద్ధి సాధించాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలని మోడీ ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. 2018-19 నాడు 7.8 శాతం అభివృద్ధితో వున్న వ్యవసాయరంగం 2024 మార్చి నాటికి 0.6 శాతానికి పడిపోయింది. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. ఆహార సబ్సిడీకి రూ.7,082 కోట్లు తగ్గించేశారు. రానున్న రోజుల్లో ఎరువులు, పురుగు మందుల ధరలు మరింతగా పెరుగుతాయి. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు కొంత ఊరటనిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.86 వేల కోట్లలో, ఇప్పటికే చేసిన పనులకు చెల్లించాల్సిన బకాయిలు 44,500 కోట్ల వరకు ఉన్నట్లు అంచనా. ఇంత తక్కువ డబ్బుతో కోట్ల మంది పేదలకు పనులు ఎలా కల్పిస్తారన్నది అర్థం కావడం లేదు. అన్నింటికి మించి ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధిం చాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించడం లేదు. దీంతో ప్రధాన సమస్యలపై ప్రజల ఆవేదన పట్టించుకోవడం మానేశారు.



# వరుస గుండెపోటు మరణాలు

- కోవిడ్ వ్యాక్సినలతో సంబంధం లేదు
- పరిశోధనల వివరాలు వెల్లడించి ఆరోగ్య మంత్రిత్వ శాఖ

**న్యూఢిల్లీ,జులై2:** కరోనా మహమ్మారి తర్వాత దేశంలో ఆకస్మిక మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా 40 ఏళ్ల లోపు వారు కూడా కార్డియాక్ అరెస్ట్‌తో ప్రాణాలు కోల్పోతుండటం కలవరపెడుతోంది. కర్నాటక లోని హసన్ జిల్లాలో వరుస గుండెపోటు మరణాలపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్, ఎయిమ్స్ వంటి సంస్థలు దీనిపై పరిశోధనలు చేపట్టి కీలక విషయాలు వెల్లడించాయి. ఈ మరణాలకు, కొవిడ్ వ్యాక్సిన్లతోఎలాంటి సంబంధం లేదని తమ అధ్యయనాల్లో తేలినట్లు స్పష్టం చేశాయి. మునుపటి అనారోగ్య సమస్యల ప్రభావమే ఆయా వ్యక్తుల మరణాల్లో కీలక అంశమని పేర్కొన్నాయి. ఈమేరకు అధ్యయనాల నివేదికలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. జన్యుపరమైన సమస్యలు, జీవన శైలి, మునపటి అనారోగ్యాలు.. ఇలా ఏవైనా కావొచ్చు‘ అని అధ్యయనాల్లో తెలిపాయి. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తప్పుదోవ పట్టించేవేనని పునరుద్ఘాటించాయి. ఆధారాల్లేకుండా చేసే ఇలాంటి ప్రచారాలు వ్యాక్సిన్లపై విశ్వసనీయతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తంచేశాయి. కొవిడ్ మహమ్మారి సమయంలో ఈ టీకాల వల్లే ఎంతోమంది ప్రాణాలు నిలిచాయని గుర్తుచేశాయి. 18-45 ఏళ్ల వయసు వారిలో ఆకస్మిక మరణాలు సంభవించడంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ), ఎయిమ్స్ పరిశోధనలు చేశాయి. 2023 మే-ఆగస్టు మధ్య 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పలు ఆసుపత్రుల్లో సర్వే చేశాయి. ఆరోగ్యంగా కన్పించినప్పటికీ 2021 అక్టోబరు నుంచి 2023 మార్చి మధ్య ఉన్నట్టుండి మరణించిన వారి డేటాను పరిశీలించాయి. వీటిని అధ్యయనం చేసిన తర్వాత.. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని గుర్తించినట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి.‘భారత్‌లో కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితం, సమర్థవంతమైనవి. వీటివల్ల దుష్ప్రభావాలు చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే కన్పించాయి. గుండె సంబంధిత ఆకస్మిక మరణాలకు అనేక కారణాలు ఉన్నాయి.

# బీహార్‌లో బూత్‌స్థాయి ఏజెంట్ల పెంపు

- ఆందోళనలు రాకుండా ముందే చర్యలు
- నివాసం ఉన్న చోటే ఓటు ఉండాలని ఆదేశాం



**న్యూఢిల్లీ,జులై2:** బీహార్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్) కోసం బూత్ స్థాయి ఏజెంట్ల (బిఎల్‌ఎ)ను పెంచాలని ఎన్నికల కమిషన్ బుధవారం ఆదేశించింది. తర్వాత ఆందోళనలు లేవనెత్తకుండా ముందుగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రణాళిక ప్రకారం సజావుగా కొనసాగుతోందని, జూన్ 24న జారీ చేసిన ఆదేశాలను పాటిస్తోందని ఇసి పేర్కొంది. ఎస్‌ఐఆర్ పక్రియ గురించి రాజకీయ పార్టీలతో బుధవారం జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఇసి వర్గాలు తెలిపాయి. భారీ కసరత్తులో సుమారు లక్షమంది శిక్షణ పొందిన బూత్ లెవల్ అధికారులు, 243 మంది ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, 38 జిల్లా, ఎన్నికల అధికారులు, 9 డివిజన్‌ల కమిషనర్లు,బీహార్ ప్రధాన ఎన్నికల అధికారి సమన్వయంతో లక్షమంది వాలంటీర్లు పాల్గంటారు. ఇసిఐ ద్వారా నమోదు చేసిన గుర్తింపుపొందిన జాతీయ, రాష్ట్రీయ రాజకీయ పార్టీలు ఇప్పటికే పోలింగ్ స్టేషన్లలో 1.5లక్షలకు పైగా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించు కున్నప్పటికీ, పార్టీలు అదనపు బిఎల్‌ఎలను నియమించడానికి సమయం ఉందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. తర్వాత ఫిర్యాదు చేయడం కన్నా ముందుగానే ఎక్కువ మంది బిఎల్‌ఎలను నియమించాలని ఇసి వర్గాలు తెలిపాయి. ఇదిలావుంటే ప్రజలు తాము ఎక్కడ నివాసం ఉంటున్నారో అక్కడే ఓటర్లుగా నమోదు చేసుకోవాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. తమకు సొంత ఇల్లు వేరే చోట ఉందని అక్కడ ఓటరుగా నమోదు చేసుకోకూడదన్నారు. బిహార్‌లో ఓటర్ల జాబితాలను ప్రత్యేకంగా ముమ్మర తనిఖీ చేస్తున్ననేపథ్యంలో ఆయన ఈమేరకు తెలిపారు. నివాసం ఉంటున్న చోటే ఓటు ఉండాలన్న నిబంధన పాటించాలని అన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ప్రజలు తాము ఏ అసెంబ్లీ నియోజకవర్గంలో నివాసం ఉంటున్నారో అక్కడ మాత్రమే ఓటుహక్కు పొందాలని తనను కలిసిన బూత్ స్థాయి అధికారులకు సీఈసీ వివరించారు. ఢిల్లీలో నివాసం ఉంటూ పట్నాలో ఇల్లు ఉందని అక్కడ ఓటుహక్కు పొందలేరని పేర్కొన్నారు. ప్రజలు తాము వలస వెళ్లిన చోట ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, కాని పాత నియోజకవర్గంలో ఓటరు కార్డును ఉంచుకోవడం శిక్షార్హమైన నేరమని ఈసీ అధికారులు తెలిపారు.

# మీడియాతో ఆసక్తికర విషయాలను పంచుకున్న ధావన్



అభిమానులు ముద్దుగా 'గబ్బర్' అని పిలుచుకునే శిఖర్ ధావన్ అంతర్జాతీయ క్రికెట్ నుంచి త్వరగా రిటైర్ అయ్యారు. అయితే ఇంత త్వరగా వీడ్కోలు చెప్పాల్సి వస్తుందని ధావన్‌కు కూడా తెలియదు. కెరీర్ ప్రారంభంలో శిఖర్ ధావన్ ప్రదర్శన పెద్దగా ఆకట్టుకోలేదు. కానీ 2013లో శిఖర్ ధావన్ కెరీర్‌లో కొత్త మలుపు వచ్చింది. ప్రపంచం శిఖర్ ధావన్‌ను గుర్తించింది. తన టెస్ట్ అరంగేట్ర మ్యాచ్‌లోనే ఆస్ట్రేలియాపై అద్భుతమైన సెంచరీ చేసి.. తాను చాలా కాలం పాటు టీమిండియా కోసం ఓపెనింగ్ చేయబోతున్నానని నిరూపించాడు. శిఖర్ ధావన్ చాలా కాలం పాటు టీమిండియాకు ఓపెనింగ్ బ్యాటర్ గా వ్యవహరించాడు. కానీ త్వరలోనే శిఖర్ ధావన్ కెరీర్ ముగిసింది. అయితే భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ తన ఆత్మకథ "ది వన్"ను ప్రకటించారు. తన ఆత్మకథ ప్రకటన సందర్భంగా ఓ ఆంగ్ల మీడియాతో శిఖర్ ధావన్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన కెరీర్ త్వరగా ముగియడానికి కారణమైన ఆ ఇద్దరు ఆటగాళ్లు ఎవరో శిఖర్ ధావన్ స్వయంగా ఇప్పుడు చెప్పుకొచ్చాడు.యువ ఆటగాడు ఇషాన్ కిషన్ డబుల్ సెంచరీ చేసినప్పుడు తన కెరీర్ ముగియబోతుందని అర్థమైందని శిఖర్ ధావన్ చెప్పుకొచ్చాడు. తనను జట్టు నుంచి తొలగించినప్పుడు ఎవరినీ సంప్రదించలేదని వెల్లడించాడు. జట్టు నుంచి తొలగించాక ఎవరికీ ఫోన్ చేయలేదని.. అయితే కొంతమంది సహచరులు మాట్లాడి మద్దతు ఇచ్చారన్నారు. అయినా దీని గురించి అస్సలు నిరాశపడలేదని.. దానిని ఆస్వాదిస్తున్నట్లు శిఖర్ ధావన్ చెప్పుకొచ్చాడు. శిఖర్ ధావన్ మాట్లాడుతూ.. "శుభ్‌మన్ గిల్ ఆ సమయంలో మూడు ఫార్మాట్లలో మంచి ప్రదర్శన చేస్తున్నాడు. అయితే నేను వన్డే జట్టులో మాత్రమే ఉన్నాను. అప్పుడు నా కెరీర్ ఎక్కువ కాలం కొనసాగదని నాకు అర్థమైంది." అని శిఖర్ ధావన్ చెప్పుకొచ్చాడు. వన్డే ఫార్మాట్ శిఖర్ ధావన్‌కు అత్యంత అద్భుతంగా ఉంది. 2013 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో శిఖర్ ధావన్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచాడు. ఆ తర్వాత శిఖర్ ధావన్ 2015 వన్డే ప్రపంచ కప్, 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేశాడు. శిఖర్ ధావన్ కెరీర్ చాలా అద్భుతంగా ఉంది. శిఖర్ ధావన్ టీమిండియా కోసం 34 టెస్టులు, 167 వన్డేలు, 68 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 34 టెస్ట్ మ్యాచ్‌ల 58 ఇన్నింగ్స్‌లలో బ్యాటింగ్ చేస్తూ ధావన్ 2315 పరుగులు చేశాడు. ఇందులో 7 సెంచరీలు, 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. వన్డేలలో ధావన్ 6793 పరుగులు చేశాడు. ఇందులో 17 సెంచరీలు, 39 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టీ20లలో శిఖర్ ధావన్ 1759 పరుగులు చేశాడు. ఇందులో 11 అర్ధ సెంచరీలు ఉన్నాయి.

# హాఫ్ సెంచరీతో కదం తొక్కిన జైస్వాల్.. తొలి సెషన్‌లో భారత్ స్కోర్ !



ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్ హోరాహోరీగా సాగుతోంది. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఈ మ్యాచ్ లో బౌలింగ్ ఎంచుకున్నాడు. ఇక ముందుగా బ్యాటింగ్ కు దిగిన భారత్%ా% తొలి సెషన్ ముగిసే సమయానికి 98/2తో నిలిచింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ మరోసారి అద్భుతంగా రాణిస్తూ 62లి పరుగులతో క్రీజులో ఉన్నాడు.ఇతర బ్యాటర్లంతా తడబడుతున్నప్పటికీ, జైస్వాల్ మాత్రం స్థిరంగా కనిపించాడు. ఈ క్రమంలో జైస్వాల్ తన 11వ టెస్ట్ అర్ధశతకాన్ని నమోదు చేశాడు. ఇంగ్లాండ్‌పై నాలుగో అర్ధశతకం కావడం విశేషం. అతనికి తోడుగా ప్రస్తుతం క్రీజులో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (1లి) ఉన్నాడు.ఓపెనర్లు కేఎల్ రాహుల్, జైస్వాల్ జాగ్రత్తగా ఆరంభించారు. అయితే రాహుల్ పూర్తిగా స్థిరపడలేకపోయాడు. క్రిస్ వోక్స్ తన అద్భుతమైన లెంగ్త్‌తో క్లీన్‌బౌల్డ్ చేయడంతో రాహుల్ 2 పరుగులకే వెనుదిరిగాడు.ఆ తర్వాత వచ్చిన కరుణ్ నాయర్ జైస్వాల్ కలిసి మంచి భాగస్వామ్యం నెలకొల్పారు. కానీ లంచ్‌కు ఒక ఓవర్ ముందు బ్రిడన్ కార్స్ కరుణ్‌ను అవుట్ చేశాడు.కాగా, ఈ మ్యాచ్ కు భారత్ ఈ మ్యాచ్ కోసం మూడు మార్పులు చేసింది. బుమ్రా, శార్దూల్ ఠాకూర్, సాయి సుదర్శన్‌లను తుది జట్టులోనుంచి తప్పించి%ా% నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, ఆకాష్ దీప్‌లకు అవకాశం ఇచ్చింది.

# అరంగేట్రంలోనే అదరగొట్టిన కోడి యూసుఫ్



సౌతాఫ్రికాకు ఓ కొత్త స్టార్ ప్లేయర్ దొరికేశాడు. జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో అరంగేట్రం చేసిన యువ పేసర్ కోడి యూసుఫ్ తన బౌలింగ్‌తో అదరగొట్టేశాడు. తన బౌలింగ్‌తో బ్యాట్స్‌మెన్‌ను బెంబేలెత్తించి ఏకంగా మూడు వికెట్లు తీశాడు. తన బౌలింగ్ చూస్తుంటే సౌతాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ గుర్తుకు వస్తున్నాడని అభిమానులు అంటున్నారు. మరి ఈ కోడి యూసుఫ్ ఎవరు అతని బ్యాక్‌గ్రౌండ్ ఏంటో వివరంగా తెలుసుకుందాం. కోడి యూసుఫ్ రాకతో సౌతాఫ్రికా టీం బౌలింగ్ విభాగానికి కొత్త బలం వచ్చి చేరింది. ఈ 27 ఏళ్ల యువ పేసర్ జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆరంగేట్రంలోనే అద్భుతంగా బౌలింగ్ వేసి అందరి దృష్టిని తన వైపు తిప్పుకున్నాడు. తన 14 ఓవర్ల స్పెల్‌లో కేవలం 42 పరుగులు ఇచ్చి మూడు కీలక వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే కీలక బ్యాట్స్‌మెన్లు అయిన తకుద్జ్వనషే కైటానో, నిక్ వెల్చ్, వెల్లింగ్‌టన్ మసకద్జాను ఫెవీలియన్‌కు పంపాడు.సౌతాఫ్రికా తమ మొదటి ఇన్నింగ్స్‌ను 418 పరుగుల వద్ద డిక్లేర్ చేయగా, జింబాబ్వేను 251 పరుగులకే ఆలౌట్ చేయడంలో కోడి యూసఫ్ కీలక పాత్ర పోషించాడు. అతని ఈ బ్లాక్‌బస్టర్ అరంగేట్రం అభిమానులందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా, అతని బౌలింగ్‌లో దక్షిణాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ ను గుర్తుచేసే కొన్ని అంశాలు కనిపించాయని క్రికెట్ నిపుణులు అంటున్నారు. కోడి యూసఫ్ దక్షిణాఫ్రికాలోని క్నిస్నా పట్టణంలో ఏప్రిల్ 10, 1998న జన్మించాడు. ప్రస్తుతం తన వయసు 27 సంవత్సరాలు. జాతీయ జట్టులోకి రాకముందు, యూసఫ్ డొమెస్టిక్ క్రికెట్‌లో గౌటెంగ్, లయన్స్ జట్ల తరపున ఆడాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో యూసఫ్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అతను ఆడిన 33 మ్యాచ్‌లలో ఏకంగా 103 వికెట్లు తీసి సత్తా చాటుకున్నాడు. ఈ అద్భుతమైన ప్రదర్శన కారణంగానే తనకు సౌతాఫ్రికా టెస్ట్ లో ఛాన్స్ దొరికింది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో యూసఫ్ ఎనిమిది సార్లు నాలుగు వికెట్ల హాల్స్, నాలుగు సార్లు ఐదు వికెట్ల హాల్స్ సాధించాడు. ఈ సమయంలో తన ఎకానమీ 3.38గా ఉంది.కోడి యూసఫ్ దక్షిణాఫ్రికాకు చెందిన టీ20 లీగ్ %ూూ%20లో కూడా ఆడుతాడు. అతను పార్ల్ రాయల్స్ జట్టు తరపున ఐదు మ్యాచ్‌లలో మూడు వికెట్లు తీశాడు. అయితే బౌలింగ్ ఎకానమీ మాత్రం 10గా ఉంది. పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే, యూసుఫ్ సెప్టెంబర్ 2023 లో ఆష్లిన్ యూసుఫ్‌ను పెళ్లి చేసుకున్నారు. యూసఫ్ 2018లోనే తన టీ20 కెరీర్‌ను ప్రారంభించాడు. మపుమలంగ జట్టు తరపున కెన్యాతో జరిగిన మ్యాచ్‌లో కూడా ఆడాడు. ప్రస్తుతం టెస్ట్ అరంగేట్రం చేయడం ద్వారా తను ఇంటర్నేషనల్ క్రికెట్లోకి అడుగుపెట్టాడు.

# సెప్టెంబర్ 5న ఆసియాకప్ 2025 ప్రారంభం!



సియా కప్ 2025లో ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సెప్టెంబర్ 4 లేదా 5న టోర్నీలో ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఇక ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్.. సెప్టెంబర్ 21న జరగనుంది! ఈ టోర్నీ తటస్థ వేదిక యూఏఈలో జరుగుతుంది! భారత్ – పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్.. సెప్టెంబర్ 7న దుబాయ్‌లో జరగనున్నట్లు సమాచారం. ఈ టోర్నీ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య తలెత్తిన ఉద్రిక్తతల మధ్య సందిగ్ధంలో మారిన ఆసియా కప్ 2025పై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ టోర్నీలో త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ మేరకు ఈ ఏడాది సెప్టెంబర్ 4 లేదా 5న ఈ టోర్నీకి తెరలేవనున్నట్లు తెలుస్తోంది. ఇక ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 21న జరగనున్నట్లు సమాచారం. ఆసియా కప్ 2025లో భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్.. సెప్టెంబర్ 7న దుబాయ్‌లో జరగనున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఆసియా కప్ 2025కు భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. కానీ భారత్–పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, ఈ టోర్నమెంట్‌ను తటస్థ వేదికైన యూఏఈలో నిర్వహించాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నిర్ణయించినట్లు తెలుస్తోంది. గతంలో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సమయంలో కుదిరిన ఒప్పందం ప్రకారం, భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌లు తటస్థ వేదికలపై జరుగుతాయి. ఇదే రూల్‌ను ఆసియా కప్‌లో కూడా ఫాలో కానున్నారు.భారత్ వేదికగా 2026లో టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఈ నేపథ్యంలో దానికి సన్నాహకంగా ఆసియా కప్ 2025ను టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. ఈ ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, యూఏఈ జట్లు పాల్గొంటాయి. గ్రూప్ దశ, సూపర్ ఫోర్, ఆపై ఫైనల్ మ్యాచ్‌లతో ఈ టోర్నమెంట్ జరగనున్నట్లు సమాచారం. భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉంటాయని, దీంతో అభిమానులు కనీసం 2 సార్లు ఈ దాయాదుల పోరును చూసే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే జరిగితే సెప్టెంబర్ 14న మరోసారి భారత్, పాక్ తలపడతాయి. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల మధ్య కొన్నేళ్లుగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం లేదు. కేవలం ఐసీసీ టోర్నీలు, ఆసియా కప్‌లో మాత్రమే తలపడుతున్నాయి. కానీ పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ – పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు మరింత దిగజారాయి. దీంతో ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ ఉండకపోవచ్చని అంతా భావించారు. కానీ ఏసీసీ చొరవ.. ప్రసారకర్తలు, స్పాన్సర్‌ల విజ్ఞప్తి మేరకు ఈ టోర్నీలో పాల్గొనాలని భారత డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

# నెలకు రూ.4 లక్షలు చెల్లించాల్సిందే!



**• షమీకి షాకిచ్చిన హైకోర్టు**

టీమ్ఇండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీకి కలకత్తా హైకోర్టు బిగ్ షాకిచ్చింది. తన విడిపోయిన భార్య హసీన్ జహాన్‌కు భరణంగా నెలకు రూ.4 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. 2018లోనే భరణం హసీన్ కోసం కోర్టును ఆశ్రయించారు. అప్పట్నుంచి ఈ వ్యవహారంపై వాదనలలు జరగ్గా, ఈ మేరకు కలకత్తా హైకోర్టు తాజాగా తీర్పునిచ్చింది.అయితే ఇందులో రూ.1.50 లక్షలు తన మాజీ భార్య హసీన్‌కు, రూ.2.50 లక్షలు తన కూతురు ఐరాకు వ్యక్తిగత ఖర్చులు, ఇతర అవసరాలు వెళ్తుందని కోర్టు తీర్పులో పేర్కొంది. అయితే షమీ– హసీన్ దాదాపు ఏడేళ్ల నుంచి విడివిడిగా ఉంటున్నారు. ఈ క్రమంలో తాజా తీర్పు 2018 ఏడేళ్ల నుంచే వర్తిస్తుందని తెలిపింది. ఈ లెక్కన షమీ గత ఏడేళ్ల నుంచి నెలకు రూ.4 లక్షల చొప్పున భరణం చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తం దాదాపు రూ.3.36 కోట్లు అవుతుంది. అయితే హసీన్ పిటిషన్‌పై గతంలో విచారణ జరిపిన జిల్లా సెషన్స్ కోర్టు షమీ నెలకు రూ. 50 వేలు (భార్యకు), రూ. 80 వేలు (కుమార్తెకు) చెల్లించాలని ఆదేశించింది. కానీ, ఈ తీర్పుపై హసీన్ అసంతృప్తి వ్యక్తం చేసింది. కుమార్తె భవిష్యత్ అవసరాల దృష్ట్యా భరణం నెలకు రూ.10 లక్షలు కావాలంటూ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది.హైకోర్టు సైతం ఆమె పిటిషన్‌ను పరిగణలోకి తీసుకుంది. ఇక షమీ ఆదాయం దృష్టిలో ఉంచుకొని, హసీన్‌కు భరణాన్ని పెంచాలని నిర్ణయించి, తాజాగా తీర్పు వెలువరించింది. అలాగే ఈ కేసును ఆరు నెలల్లోగా పరిష్కరించాలని కింది కోర్టుకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.కాగా, మహ్మద్ షమీ– హసిన్ జహాన్ 2014లో వివాహం చేసుకున్నారు. ఈ జంటకు 2015లో ఐరా జన్మించింది. ఆ తర్వాత షమీ, జహాన్‌కు మధ్య మనస్పర్థలు పెరిగాయి. ఈ నేపథ్యంలో షమీపై జహాన్ 2018లో గృహహింస కేసు సైతం పెట్టింది. అప్పట్నుంచి వీరిద్దరూ విడివిడిగా ఉంటున్నారు. కూతురు ఐరా కూడా హసీన్ దగ్గరే ఉంటోంది.

# టీమ్ఇండియా క్రికెటర్లకు అలెర్ట్

**• హొటల్ నుంచి బయటకు రావొద్దని ఆదేశం**



అండర్సన్– తెందుల్కర్ టెస్టు సిరీస్‌లో రెండో మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. బిర్మింగమ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. అయితే ప్రస్తుతం బర్మింగమ్‌లో ఉన్న భారత క్రికెటర్లను భద్రతాపరమైన కారణాలతో హొటల్ నుంచి బయటకు రావొద్దని అక్కడి పోలీసులు సూచించారు. ప్రస్తుతం ఇది క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ఇంగ్లాండ్ పర్యటనలో రెండో టెస్టు నేపథ్యంలో టీమ్ఇండియా క్రికెటర్లు ఇప్పటికే బర్మింగమ్ చేరుకున్నారు. ఈ క్రమంలో మంగళవారం బర్మింగ్‌హామ్ నడిబొడ్డున సెంటినరీ స్క్వేర్‌లో అనుమానాస్పద వస్తువు కనిపించడంతో భారత క్రికెట్ జట్టును హొటల్ లోపలే ఉండాలని పోలీసులు కోరారు. ఈ విషయాన్ని బీసీసీఐ వర్గాలు కూడా ధ్రువీకరించాయి. అనుమానాస్పద వస్తువు కారణంగా సెంటనరీ స్క్వేర్‌ను ఆధీనంలోకి తీసుకున్నట్లు బర్మింగ్‌హామ్ సిటీ సెంటర్ పోలీసులు తెలిపారు.అలాగే సమీపంలో పలు భవనాలను ఖాళీ చేయించామని ఆ వైపు రావొద్దని పోలీసులు కోరారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు తమ హొటల్ సమీపంలో తిరిగే అవకాశం ఉండడంతో ముందు జాగ్రత్తగా వారిని బయటకు రావొద్దని కోరారు. మంగళవారం కెప్టెన్ శుభమన్ గిల్ సహా 8మంది ఆటగాళ్లు ఎడ్జ్‌బాస్టన్‌లో ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొనగా మిగిలిన 10 మంది విశ్రాంతి తీసుకున్నారు. గంట తర్వాత సెంటినరీ స్క్వేర్‌లో నిర్బంధం ఎత్తేశామని రాకపోకలకు అనుమతిస్తున్నట్లు పోలీసులు సోషల్ మీడియాలో ప్రకటించారు.



# నటనను వదిలేశానంటూ రూమర్లు

## - అలాంటిదేమీ లేదన్న నటి కోమలి ప్రసాద్

లుగు చిత్రసీమలో తనదైన ముద్ర వేసుకుని నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కోమలి ప్రసాద్. ఇటీవల నాని 'హిట్ 3' మూవీలో ముఖ్యపాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ, త్వరలో 'శశివదనే' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆమె గురించి కొన్ని అబద్ధపు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. నటనకు గుడ్ బై చెబుతూ డాక్టర్ వృత్తిలోకి మారిపోయింది అని పుకార్లు వినిపించడంతో, కోమలి తానే స్వయంగా స్పందించారు.. 'అందరికీ నమస్కారం. ఇటీవల నా గురించి డాక్టర్‌గా మారిపోయానని, నటనను పూర్తిగా వదిలేశానని కొన్ని అసత్య వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు ప్రముఖ మీడియా సంస్థలు కూడా దీనిని నిజమైందన్నట్లుగా ప్రచారం చేయడం బాధాకరం. ఇది పూర్తిగా అసత్యం. నిజానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సినిమాల్లో నా స్థానం సంపాదించుకున్నాను. ఆ శివుని ఆశీస్సులతో నా నటనా ప్రస్థానం కొనసాగుతోంది. ఈ రకమైన రూమర్లు నాలోను, నా శ్రేయోభిలాషుల్లోను అనవసరంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకూడదని మనస్ఫూర్తి వేడుకుంటున్నాను. అందుకే ఈ పోస్ట్ ద్వారా నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకున్నాను. నటన నాకు ఒక్క ఉద్యోగం మాత్రమే కాదు.. అది నా జీవన విధానం. చివరి శ్వాస వరకు నేను నటనతోనే జీవించాలనుకుంటున్నాను. ప్రస్తుతం కొత్త స్క్రిప్ట్‌లను ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాను. త్వరలోనే మీ అందరినీ గర్వపడేలా చేసే కొత్త ప్రాజెక్ట్‌ల వివరాలతో మీ ముందుకు వస్తాను. నా ప్రయాణంలో వెన్నెముకలా నిలిచిన నా శ్రేయోభిలాషులకు, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అని కోమలి ప్రసాద్ తేల్చిచెప్పింది.

# వార్-2ను తెలుగులో రిలీజ్ చేయనున్న నాగవంశీ



యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ యాక్షన్ మూవీ వార్ 2. బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడుఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఎన్టీఆర్, హృతిక్ మధ్య వచ్చే యాక్షన్ ఎపిసోడ్స్ ఫ్యాన్స్ కు విజువల్ ఫీస్ట్ ఇస్తాయని యూనిట్ కూడా బలంగా నమ్ముతోంది. యష్ రాజ్ ఫిల్మ్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సినిమా తెలుగు రైట్స్ ను సితార ఎంటె÷-టంల్గ÷నమెంట్స్ నాగవంశి సుమారు రూ. 90 కోట్లకు కొనుగులు చేసారు. తెలుగు సినిమా చరిత్రలో ఒక నాన్ తెలుగు సినిమాకు ఈ ధర పలకడం హిస్టరీ. కేవలం ఎన్టీఆర్ నటిస్తుండడంతోనే ఆ రేట్ పలికిందనేది వాస్తవం. అనుగుణంగానే వార్ 2 తెలుగు స్టేట్స్ రిలీజ్ ను అదే స్థాయిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు నాగవంశీ. ఆగస్టు 14న తెల్లవారు జామున షోస్ వేసేలా ఎ÷-లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే అందుకు అందుకోసం థియేటర్స్ తో చర్చలు కూడా చేస్తున్నారట. భారీ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా వస్తున్న వార్ 2 ను తెలుగు రాష్ట్రాల్లో మొదటి రోజు బి÷-గగెస్ట్ నంబర్స్ ఉండబోతున్నాయి. అలాగే తమిళ సుపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనకరాజ్ కాంబోలో వస్తున్న పాన్ ఇండియా బి÷-గగెస్ట్ మల్టీస్టారర్ కూలీతో పోటీగా రిలీజ్ అవుతుంది వార్ 2.



# నెగెటివ్ ప్రచారానికి చెక్

## • మంచు విష్ణును ఫాలో అవుతానన్న దిల్ రాజు

నెగెటివ్ ట్రోలింగ్‌ని, ఫేక్ రివ్యూస్‌ని అరికట్టడంలో మంచు విష్ణుని ఫాలో అవుతాం అని ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు.. 'కన్నప్ప' మూవీ విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం చాలా ఉపయోగపడేదని అభినందించాడు. ఇకపై మేము కూడా అదే ఫాలో అవుతామని చెప్పారు. మంచు విష్ణు నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా రిలీజ్‌కి రెండు రోజుల ముందే మంచు విష్ణు ఓ హెచ్చరికను జారీ చేశారు. 'కన్నప్ప' సినిమాని టా÷-గగ్గ÷ట్‌గా చేసుకొని కావాలని ఎవరైన నెగెటివ్‌గా పోస్టులు పెట్టిన, వ్యక్తిగత టార్గెట్ చేసిన.. ఉద్దేశ్యపూర్వకంగా విమర్శలు చేస్తూ పరువుకు భంగం కలిగిస్తే కోర్టు ద్వారా చర్యలు తీసుకుంటాం' అని హెచ్చరిస్తూ పబ్లిక్ కాషన్ నోటీస్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది మంచి ఫలితాన్ని ఇచ్చింది. రిలీజ్ తర్వాత ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్ పెద్దగా జరగలేదు. ట్వీటర్‌లో సినిమాపై, మంచు ఫ్యామిలీపై నెగెటివ్ పోస్ట్‌లు పెట్టలేదు. సినిమాకు విమర్శల కంటే ప్రశంసలే ఎక్కువగా వచ్చాయి. అయితే ఈ విషయంలో దిల్ రాజు విష్ణు పద్ధతికి ఫిదా అయ్యారు..ఆయన నిర్మించిన తాజా చిత్రం 'తమ్ముడు' జులై 4న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన మీడియాతో ముచ్చటిస్తూ.. నెగెటిట్ ట్రోలింగ్‌పై స్పందించారు.. ' 'కన్నప్ప చిత్రబృందం మంచి నిర్ణయం తీసుకుంది. రిలీజ్‌కు ముందే అలా ఒక హెచ్చరిక జారీచేసింది.. దీంతో ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్, పైరసీ తగ్గిపోతుంది. అలా అని రివ్యూస్‌ని ఆపడం మా ఉద్దేశం కాదు. రివ్యూస్ రాయండి. కానీ రాసే ముందు ఒక్కసారి ఆలోచించండి. సినిమాపై కావాలని నెగెటివ్‌గా రాస్తే.. ఎక్కువగా నష్టపోయేది నిర్మాత మాత్రమే. హీరోలు, దర్శకులు ఈ సినిమా కాకపోతే మరో సినిమాతో హిట్ కొడతారు. కానీ నిర్మాత అయితే ఆ సినిమాకు డబ్బులు పోగొట్టుకోవాల్సిందే కదా అది దృష్టిలో పెట్టుకొని జన్యూన్‌గా రివ్యూస్ ఇవ్వండి. దయచేసి హెల్ప్ చేయకపోయినా పర్లేదు ..డ్యామేజ్ మాత్రం చేయద్దు' అని దిల్ రాజు విజ్ఞప్తి చేశాడు.


# రామాయణం ఫస్ట్ పార్ట్ షూట్ పూర్తి

## • నేడు గ్లింప్స్ విడుదల అంటూ ప్రచారం




బాలీవుడ్‌లోని ప్రముఖ దర్శకుల్లో ఒకరైన నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్-ఇండియా మైథలాజికల్ మూవీ 'రామాయణ' .తొలి భాగం షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానుల్లో భారీ అంచనాలు పెంచుతుంది. ఇందులో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా కనిపించనుండగా, కన్నడ రాక్‌స్టార్ యష్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. అలాగే కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనుందన్న వార్తలు వెలువడుతున్నాయి. తాజాగా షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా సినిమా యూనిట్ కేక్ కట్ చేస్తూ జరుపుకున్న సంబరాలు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. ఫోటోలు, వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. షూటింగ్ పూర్తయినందున, సినిమాకు సంబంధించిన గ్లింప్స్ వీడియోను జూలై 3న విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ ఈవెంట్‌కు టీమ్ మొత్తం హాజరుకానున్నారు. బెంగళూర్‌లో జరగనున్న ఈ కార్యక్రమం కోసం తారలంతా అక్కడికి బయల్దేరుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిత్రంలో లక్ష్మణుడిగా రవి దూబే కనిపించనుండగా, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్, హనుమాన్‌గా సన్నీ డియోల్, దశరథుడిగా అరుణ్ గోవిల్ కనిపించి అలరించనున్నారు. ఇక యష్ ఈ చిత్రంలో నటించడమే కాకుండా, సినిమాని నిర్మిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలతో పాటు పలు ఇతర భారతీయ భాషల్లో విడుదల కానుంది. భారీ స్థాయిలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ త్వరలో వెల్లడించనున్నట్టు చిత్ర బృందం తెలిపింది. రామాయణం రూపంలో భారతీయ సినీ చరిత్రలో మరో విజువల్ వండర్ రాబోతుందన్న ఊహలు జోరుగా వినిపిస్తున్నాయి.

# పొట్టి గౌనులో పెద్ద పాప



బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన ఎంతో మంది స్టార్ కిడ్స్‌లో సారా అలీ ఖాన్ ఒకరు. ఈమె సినిమాలపై ఆసక్తితో 2018లో కేదార్‌నాథ్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతే కాకుండా ఆ సినిమా కమర్షియల్‌గా మంచి విజయాన్ని కట్టబెట్టింది. దాంతో సారా అలీ ఖాన్ కి బాలీవుడ్‌లో వరుస ఆఫర్లు వచ్చాయి. గత ఏడాది ఈమె నటించిన రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి.వాటిల్లో మర్డర్ ముబారక్ లో సారా నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఏ వాటన్ మేరే వాటన్ సినిమాలోనూ నటించి మెప్పించింది. ఇక ఈ ఏడాదిలోనూ సారా అలీ ఖాన్ బిజీ బిజీగా ఉంది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది ఎక్కువ సినిమాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ ఏడాదిలో స్కై ఫోర్స్ సినిమాలో నటించింది. ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.ఇక సోషల్ మీడియాలో సారా అలీ ఖాన్ రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 45 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న సారా అలీ ఖాన్ తాజాగా షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. పొట్టి గౌనులో ఆకట్టుకుంది. ఈ రేంజ్‌లో అందాల ఆరబోత కేవలం సారా అలీ ఖాన్‌కే సాధ్యం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.అందంగా కనిపించే సారా అలీ ఖాన్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. స్కిన్ టోన్ ఔట్ ఫిట్‌లో సాధారణంగా ముద్దుగుమ్మలు ఎబ్బెట్టుగా ఉంటారు. కానీ ఈ ఫోటోల్లో మాత్రం ఆమె చాలా అందంగా కనిపిస్తుంది. అంతే కాకుండా అంతకు మించి అన్నట్లుగా ముద్దుగుమ్మ ఆకట్టుకుంటూ ఉంది.

# విశ్వంభర గ్రాఫిక్స్ హాలివుడ్‌కు అప్పగింత



తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో 'విశ్వంభర' ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్‌పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్‌పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమా గ్రాఫిక్స్‌కి సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమా గ్రాఫిక్స్ పనులను హాలీవుడ్‌కి చెందిన వీఎఫ్ఎక్స్ స్టూడియోకి అప్పగించినట్లు తెలుస్తుంది. ఈ హాలీవుడ్ స్టూడియో విశ్వంభర సినిమాకు సాలిడ్ అవుట్ పుట్‌ని అందించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పనులు కంప్లీట్ అయిన అనంతరం సినిమా విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నట్లు సమాచారం. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు ఒక సినిమా చేస్తున్నాడు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు.